పొంగిన వాగులు.. నిండిన చెరువులు



సంగెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది



సంస్థాన్ నారాయణపురం : జాలువారుతున్న గంగులకుంట జలపాతం



జలకళతో మోత్కూరు పెద్ద చెరువు



చౌటుప్పల్ రూరల్ : నేలపట్ల వాగు వద్ద పర్యవేక్షిస్తున్న పోలీసులు



ఆత్మకూరు(ఎం)లో పత్తి చేలో నిలిచిన వర్షపు నీరు



మోటకొండూరు : కొండాపూర్ వద్ద వాగు దాటి తాటి చెట్లు ఎక్కి వస్తున్న గీతకార్మికుడు

భూదాన్‌పోచంపల్లి : మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తోడు జంటనగరాల నుంచి వచ్చి చేరిన వరదతో మూసీ పరవళ్లు తొక్కింది. శుక్రవారం తెలవారుజామున జూలూరు, రుద్రవెల్లి గ్రామాల మధ్యన లోలెవల్ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించింది. వరదతో పాటు బురద, ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్కాకు భారీగా కొట్టుకువచ్చి బ్రిడ్జి వద్ద నిలిచింది. చెత్తాచెదారమంతా నిండి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారడంతో వరద బ్రిడ్జిపై నుంచి ప్రవహించింది. దాంతో బ్రిడ్జిపైన మొత్తం బురద చేరి కంపుకొడుతుంది. ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే అధికారులు నీటి ప్రహానికి అడ్డంకిగా మారిన చెత్తను జేసీబీతో కొంతమేర తొలగించారు. పోచంపల్లి, రేవణపల్లి, ఇంద్రియాల చెరువులు మత్తడి దూకుతున్నాయి.

వలగొండ వద్ద ఉధృతంగా మూసీ

వలిగొండ : హైదరాబాద్లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో ముసి నది పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. మండలంలోని సంగెం, వేములకొండ మూసీ లో లెవల్ వంతెనలపై నుంచి ప్రవహించింది. దీంతో ప్రయాణికులకు, వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంగెం వద్ద స్థానిక పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి దారి మళ్లించారు.

మోటకొండూరులో..

మోటకొండూర్ : ఇటీవల కురుస్తున్న వర్షానికి బిక్కేరు వాగు ప్రవహిస్తుంది. మండలంలోని కొండాపూరం గ్రామంలోని ప్రవహిస్తున్న బిక్కేరు వాగు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుంది. అటు వైపు వాగు దాటి రైతులు, గీత కార్మికులు పని చేయటానికి నీళ్లలో నడవాల్సి వస్తుంది. ఉధృతంగా ప్రవహిస్తే ప్రమాదాలు తప్పవు. కాల్వపల్లి వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు అయినప్పటికీ ఏళ్ల తరబడి వాగుపై వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. నిర్మించక పోవటంతో రైతులు, గీతకార్మికులు, కాల్వపల్లి గ్రామస్తులకు తిప్పలు తప్పడం లేదు.

కలెక్టర్ ఆదేశాలతో..

ఆలేరు: గురువారం రాత్రి 47.1మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షానికి ఆలేరు పట్టణ పరిధిలోని బైరవకుంట, ఏంకుంటల్లో జోరుగా వరదనీరు చేరింది. ఆలేరు పెద్ద వాగు పారుతోంది. బైరవకుంటను శుక్రవారం తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు సందర్శించారు. రత్నాలవాగులోకి వర్షపు నీరు చేరడంతో స్కిల్‌నగర్ శివారులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం అన్ని శాఖల అధికారులు,సిబ్బందితో తహసీల్దార్ సమావేశమయ్యారు.

మూడు గంటల పాటు..

ఆత్మకూరు(ఎం) : మండలంలో రాత్రి సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో మండల పరిధిలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహించసాగింది. ఆత్మకూరు(ఎం) మండలంలో కురిసిన వర్షాపాతం 159.9 మిల్లీమీటర్లు నమోదు అయి ప్రథమ స్థానంలో నిలిచింది.

ఉప్పొంగిన బిక్కేరు

మోత్కూరు : ఇటీవల కురుస్తున్న వర్షాలతో మోత్కూరు బిక్కేరు, మూసీ నది ప్రవహిస్తున్నాయి. దీంతో శుక్రవారం వాగులు, కుంటలు, చెరువులు జల కళను సంతరించుకున్నాయి. బిక్కేరు వాగు బ్రిడ్జి వద్ద మహిళా రైతులు భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోత్కూరు ఏటి కత్వ నుంచి స్థానిక పెద్ద చెరువులోకి వరద వచ్చి చేరుతుంది.

అడ్డగూడూరులో భారీ వర్షం

అడ్డగూడూరు : మండలంలో గురువారం రాత్రి 8గంటల నుంచి 10గంటల పాటు 132.5మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గోవిందపురం- మానాయికుంట గ్రామాల ప్రధాన రోడ్డుల ఉన్న లో లెవల్ బ్రిడ్జి వద్ద నక్కలవాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతో రెండు గ్రామాల మధ్య వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు, పోలీసులు వాగు వద్ద పర్యవేక్షించారు. మానాయికుంట-గురజాల మధ్య మూసీ నది ఉధృతంగా ప్రవహించడంతో వైకుంఠధామం నీట మునిగింది.

అలుగుపోసిన ఇంద్రపాలనగరం చెరువు

రామన్నపేట : మూసీనది వరద ఉధృతితో ఆసిఫ్‌నహర్ కాలువలో నీటి ప్రవాహం పెరిగింది. శుక్రవారం ఇంద్రపాలనగరంలోని పెద్దచెరువు అలుగు పోసింది. కాగా మండలంలో 69.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సిరిపురంలోని ప్రధాన రహదారివెంట చెట్టు కూలింది. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

జాలువారుతున్న గంగకుంట జలపాతం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గంగమూలతండా పరిధిలోని రాచకొండ ఆటవీ ప్రాంత పరిధిలోని గంగకుంట జలపాతం శుక్రవారం నుంచి జాలువారుతుంది. గురువారం ఆటవీ ప్రాంతంలో మోస్తారు వర్షం కురిసింది.. ఆటవీ ప్రాంతంలోని గుట్టల ప్రాంతంలోని వర్షం నీరు జాలువారుతు గంగకుంట ప్రాంతంకు వస్తున్నాయి. దీంతో గుట్టలపై నీరు జాలువారుతుండడంతో జలపాతం తలపిస్తుంది. ఐదేళ్ల కింద పారిన జలపాతం మళ్లీ ఇప్పుడు జాలువారింది.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్

భువనగిరి : రిజర్వేషన్ల పేరుతో బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నాకు పార్టీ నేతలు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ హాజరు కాలేదన్నారు. ఉమ్మడి జిల్లాలో సొంత పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తున్నరన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన మాట ఎక్కడ అమలు కావడం లేదన్నారు. బీసీలకు మంత్రి పదవులు, కార్పొరేషన్లలో పదవులు ఇవ్వని రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడం సిగ్గుగా ఉందన్నారు. ఈ నెల 14న కరీంనగర్‌లో పార్టీలకు అతీతంగా బీసీ గర్జన నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె వెంకటయ్య, కేశవపట్నం రమేష్, గడ్డమీది రవీందర్,శంకరయ్య, లక్ష్మీనారాయణగౌడ్,పుట్ట వీరేష్, పాండు బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై బీజేపీది ద్వంద్వ వైఖరి



రామన్నపేట : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ద్వంద్వ విధానంతో అవకాశవాద రాజకీయాలు చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరిని ఖండిస్తూ శుక్రవారం మండలకేంద్రంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బద్దెల రాజయ్య, బల్గూరి అంజయ్య, గొరిగె సోములు, ఆనంద్, నాగటి ఉపేందర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో చేపట్టిన దీక్షను భగ్నం చేసి నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ మోత్కూరు మండల, పట్టణ శాఖ కమిటీలు తీవ్రంగా ఖండించాయి.

భూదాన్‌పోచంపల్లి : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టం చేయాలని భువనగిరిలో శాంతియుతంగా దీక్షా చేస్తున్న సీపీఎం నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. సీపీఎం నాయకులను అరెస్ట్ చేసిన తీరును ఖండిస్తూ బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బోనమెత్తిన మహబూబ్‌పేట



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో బోనాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోనాలను ఎత్తుకుని, డప్పు చప్పుళ్లతో, ఆటపాటలో గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి, పెద్దమ్మ తల్లికి తమ బోనాలను సమర్పించారు. .

బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

తుర్కపల్లి (యాదగిరిగుట్ట రూరల్): బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లును వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.. ఈ నెల 19 తేదీ నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లాలో నిర్వహించే ఆపార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, ఎండీ ఇమ్రాన్, మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, గుంటిపల్లి సత్తయ్య, నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కేఆర్ భవన్‌లో ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, బుషిపాక నర్సింహ, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మండల సహాయ కార్యదర్శి మల్లేష్,పాల్గొన్నారు.

అడ్డగూడూరు అభివృద్ధికి పోరాడుదాం

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల అభివృద్ధికి పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నూతనగా ఏర్పడి చివరి మండలం కావడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన యానాల దామోదర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు, బొలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, మండల కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌ఓకు సన్మానం

ఆత్మకూరు(ఎం) : మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్.లింగయ్య బాధ్యతలు చేపట్టడంతో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఆర్మీగా ఇటీవల రిటైర్ అయి మండల కేంద్రానికి చెందిన మల్లిఖార్జున్‌ను ఘనంగా సన్మానించారు.

పాఠశాలల్లో ముందస్తు రాఖీ వేడుకలు



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు



భూదాన్‌పోచంపల్లి : శాంతినికేతన్ స్కూల్‌లో..

భువనగిరి : పట్టణంలోని దేదివ్య హైస్కూల్‌లో శుక్రవారం రాఖీ పండుగ వేడుకను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి స్వీట్స్ అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ హ్యాపీ, రాఖీ అక్షరాల రూపంలో విద్యార్థులు నిలుచున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రాఖీ పర్వదిన వేడుకలను పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్, చందన స్కూల్‌లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు తమ సహచర విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమాలలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాఖీ దుకాణాల వద్ద కొనుగోళ్ల రద్దీ

రాఖీ పండుగను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో బస్టాండ్ నుంచి సర్వీస్‌రోడ్డు వెంట పోలీస్‌స్టేషన్ వరకు, ం కొండా లక్ష్మణ్‌బాపూజీ చౌరస్తా నుంచి గాంధీపార్క్ వరకు రాఖీ అమ్మకం దుకాణాలను ఏర్పాటు చేశారు. కొనుగోలుదారులతో దుకాణాల వద్ద సందడి నెలకొంది.

భువనగిరి : జిల్లా కేంద్ర మైన భువనగిరి పట్టణంలో రాఖీ విక్రయ కేంద్రాలు విరివిగా వెలిశాయి. రాఖీ కొనుగోళ్ల సందడి మొదలైంది. శుక్రవారం రాఖీ, స్వీట్స్ షాపులు సందిడిగా మారాయి. భువనగిరి బస్టాండ్ రద్దీగా కనిపించింది.

శాంతినికేతన్ స్కూల్‌లో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్‌లో శుక్రవారం రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎడ్ల రుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధా, లలిత, సంధ్య, శారద, పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో రాఖీ కొనుగోళ్ల సందడి నెలకొంది. శుక్రవారం పట్టణాల నుంచి గ్రామాలకు వెళ్లే మహిళలు రాఖీ, మిఠాయి దుకాణాల వద్ద రద్దీ కనబడింది.

ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు



భువనగిరి : మురళీ కృష్ణ దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు



చౌటుప్పల్ : శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో..



ఆత్మకూరు(ఎం)లో..



వలిగొండ : త్రిశక్తి ఆలయంలో..



యాదగిరిగుట్టలో..



ఆలేరు : ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



మోత్కూరు : వాయినాలు అందుకుంటున్న మహిళలు



సంస్థాన్ నారాయణపురంలో..



మోటకొండూరు : చందేపల్లి గ్రామంలో..



రామన్నపేట : వెల్లంకి శివాలయంలో..



బొమ్మలరామారం : వరలక్ష్మి వ్రతం చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

పండుగ సాయన్నకు నివాళి



పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం రాజ్యంలో తిరుగుబాట్లు, ఉద్యమాలు చేసిన యోధుడు పండుగ సాయన్న జయంతిని శుక్రవారం స్థానిక అమరవీరు స్తూపం వద్ద జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కొలువుల హరినాథ్, పెంట నరసింహాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు, ఇట్టబోయిన గోపాల్, గొర్రెంకల శివశంకర్, ఎనబోయిన జంగీర్, సాదు విజయ్, ఉడుత భాస్కర్, పిట్టల బాలరాజు, దిద్దికాడి భగత్, కమ్మ వెంకటేష్, కొలువుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముశిపట్ల వాసికి డాక్టరేట్

మోత్కూరు : మోత్కూరు మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక గణేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం వాణిజ్య శాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ కృష్ణ చైతన్య పర్యవేక్షణలో తెలంగాణలో దళితుల సామాజిక, ఆర్థిక జీవన విధానం, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని, దళితులకు దళిత బంధు పథకం ఎలా ఉపయోగపడింది? అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశానని గణేష్ శుక్రవారం తెలిపారు. యూనివర్సిటీ నుంచి కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు తెలిపారు.

ఇసుకడంపు సీజ్

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో అక్రమంగా నిలువ చేసిన ఇసుకడంపును రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు శుక్రవారం తహసీల్దార్ అనిత తెలిపారు. రఘునాథపురం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతం నుంచి ఇసుక తీసుకువచ్చి నిల్వ చేసేందుకు వస్తున్న లారీ వర్షం కారణంగా దిగబడింది. దీంతో అక్కడే ఇసుకను పారబోసి లారీ తీసుకు వెళ్తున్న సమాచారం పోలీసులకు అందడంతో సంఘటన స్థలానికి చేరుకోగా వ్యాపారులు పారిపోయినట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా తహసీల్దార్ అనిత, ఆర్ఐ రమేష్, సిబ్బందితో వెళ్లగా రఘునాథపురం గ్రామం నుంచి ఆలేరు వైపు గల శివారు ప్రాంతంలో రెండు లారీల ఇసుక డంపును గుర్తించారు. ఈ విషయాన్ని మైనింగ్ అధికారులకు రిపోర్టు చేసినట్టు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

కొమురయ్య జీవితం భవిష్యత్ తరానికి ఆదర్శం

భువనగిరి : ఉపాధ్యాయుడిగా కొమురయ్య జీవితం భవిష్యత్ తరానికి ఆదర్శ కావాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం సోమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన నిబద్ధతకు నిలువెత్తు రూపం కొమురన్న జ్ఞాపకాలు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి, వేదిక కన్వీనర్ రాఘవచారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

యాదగిరిగుట్ట రూరల్ : తమ భూమిని వేరే వారికి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ, మండలంలోని కాచారం గ్రామానికి చెందిన బీబీనగరం మాతయ్య, బీబీనగరం ప్రమీల యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని కాచారం సర్వే నంబర్ 423లో ఉన్న 2.20 ఎకరాల భూమిలో కబ్జాలో ఉన్నామని తెలిపారు. కానీ రికార్డుల్లో వేరే వారి పేరు చూపిస్తుందన్నారు. ఈ భూమిని తమకు తెలియకుండా గ్రామంలోని వేరే వారికి రిజిస్ట్రేషన్ చేశారని, ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, తమ భూమిని తమకు చేయాలని పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు : మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ వంట గ్యాస్ సిలిండర్‌పై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ సీపీఐ కార్యదర్శి తొంట తిరుపయ్య అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారత్ గ్యాస్‌ను బుకింగ్ చేసుకోగా తమ గ్రామంలోకి వచ్చిన డెలివరి గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది సిలిండర్ ధర రూ.922 ఉండగా రూ.980 తీసుకున్నారని, భారత్ గ్యాస్ ఏజెన్సీపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

పెన్షన్‌దారుల హామీని నిలబెట్టుకోవాలి

మోటకొండూర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పెన్షన్ దారకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నాంచారిపేట గ్రామంలో పెన్షన్ పెంపునకు తలపెట్టిన 'చలో ఆలేరు' సభను జయప్రదం చేయాలని పెన్షన్ దారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల నరసింహ్మ, చిటికల్లా ఎల్లం, ఎండీ షరీఫ్, గంగాధర్, యాదమ్మ, చంద్రమ్మ, ప్రతాప్‌రెడ్డి, వీరయ్య, సిద్దమ్మ ఉన్నారు.

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి

భువనగిరి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై త్రివర్ణపతకాన్ని ఎగురవేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్, తిరంగా యాత్ర జిల్లా కో కన్వీనర్లు కృష్ణ, కుమారస్వామి, నాయకులు తరుణ్‌రెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి ఉన్నారు.

శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం కుమ్మరి శాలివాహన మండల కమిటీని జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, కోకన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా వంగూరి రాజు, గౌరవ అధ్యక్షుడిగా శనిగారం ఇస్తారి, వంగూరి పెంటయ్య, ఉపాధ్యక్షులుగా గుండాల లింగస్వామి, మర్రిపాల రమేష్, ప్రధానకార్యదర్శిగా చిలుకూరి వెంకటేశం , కొల్లూరి బాస్కర్, కోశాధికారిగా కామిశెట్టి రాజు, సభ్యులుగా వంగూరి బాలయ్య, గంగదారి సత్తయ్య, సోమయ్య, వీరయ్య, బండారి రాములు, తీగుళ్ల బాలరాజు, రమేశ్ ఎన్నికయ్యారు.

కళాశాలకు బియ్యం అందజేత

బొమ్మలరామారం : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. అలాగే మండలంలోని గోవింద్ తండాకు చెందిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని ఇందిరావత్ అనితకు రూ.10వేలు, మేడిపల్లికి చెందిన బీటెక్ విద్యార్థిని వల్లభోజు భావనకు రూ.10వేలు, మల్యాల గ్రామానికి చెందిన మైలారం నర్సింహ అనారోగ్యం బారిన పడడంతో ఆయనకు రూ.5వేలు అందజేశారు.

విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం

మోత్కూరు : భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు విదేశీ వస్తువులను బహిష్కరించండి, స్వదేశీ వస్తువులను ఆదరించాలని కోరుతూ మోత్కూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో శీతల పానియాలను, ఇతర వస్తువులను దహనం చేసి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా నాయకులు కె.నాగార్జునరెడ్డి ఉన్నారు.